# ఎమ్మెల్సీ పదవికి పల్లా రాజీనామా

## శాసన మండలి చైర్మన్‌కు రిజైన్ లెటర్ అందజేత

- రెండుసార్లు అవకాశం కల్పించిన పట్టభద్రులకు కృతజ్ఞతలు
- నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు రుణపడి ఉంటా
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, డిసెంబర్ 9: వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామా చేశారు.శనివారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి హైదరాబాద్‌లోని శాసన మండలి కార్యాలయంలో రిజైన్ లెటర్ అందజేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించడంతో ఎమ్మెల్సీ పదవికి ఆయన రాజీనామా చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా రెండుసార్లు గెలిపించినందుకు పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేశానని, విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలతో పాటు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేశానన్నారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలతో పాటు నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడమే కాకుండా వాటి పరిష్కారానికి పోరాడుతానని తెలిపారు. గతంలో మాదిరిగానే ముందుముందు కూడా తన సహాయ సహకారాలు పట్టభద్రులకు ఉంటాయన్నారు.



శాసన మండలి చైర్మన్‌కు రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

పట్టభద్రుల ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన గులాబీ అధినేత కేసీఆర్‌కు రుణపడి ఉంటానన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పార్టీ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పదవీకాలంలో సహాయ సహకారాలు అందించిన మండలి చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

### రేపు చేర్యాలలో ఎమ్మెల్యే 'పల్లా' పర్యటన

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సోమవారం చేర్యాలలో పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం శనివారం విలేకరులకు తెలిపారు. జనగామ ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం మొదటిసారిగా పల్లా చేర్యాల పట్టణానికి వస్తున్న సందర్భంగా మండలంలోని పార్టీ ప్రజాప్రతినిధులు, గ్రామశాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఉదయం 12 గంటల నుంచి ఎమ్మెల్యే పల్లా చేర్యాల బీఆర్ఎస్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని, సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

# రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు

- కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్
- రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం పోస్టర్ ఆవిష్కరణ

సిద్దిపేట, డిసెంబర్ 9: పేదల వైద్యం కోసం ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచినట్లు కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. శనివారం సిద్దిపేట గవర్నమెంట్ జనరల్ దవాఖానలో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యసాయం రూ.10 లక్షల పోస్టర్‌ను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్, జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్, దవాఖాన ఆర్ఎంఓ డాక్టర్ సదానందంతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం 2008లో ప్రారంభమైందన్నారు. ఇప్పటి వరకు రూ. 5 లక్షల వైద్య సాయం పేదలకు అందేదని, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు పరిమితిని ప్రభుత్వం పెంచిందన్నారు. జిల్లాలో తొమ్మిది ప్రైవేట్ దవాఖానలు, ఐదు ప్రభుత్వ దవాఖానల్లో అమలవుతుందన్నారు. రూపాయి ఖర్చు చేయకుండా రూ. 10 లక్షల వరకు ఖరీదైన కార్పొరేట్ వైద్య సేవలను ఆరోగ్యశ్రీలో పొందవచ్చన్నారు.

**WANTED HEAD MASTER**
Qualification:
1) B.Sc./B.Com./BA+B.Ed.
2) Fluent in English
3) Experience: 3 to 5 years
Salary: Based on Experience
Address: JHR High School, Sangapur, Gajwel Municipality, Dt. Siddipet.
**Contact : 9959542188**

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT GAJWEL O.S. No. 119 of 2023
Between
Gande Yadagiri. ...Plaintiff.
AND
Pitla Hanmaiah. ...Defendant.
To,
Sri. Pitla Hanmaiah S/o Chandraiah, aged about 44 years, Occu: Junior Assistant, Municipal Office, Dubbak Town and Mandal, Siddipet District-502108, Cell No: 8985031089
Please take notice that the plaintifi's have filed the above case against you for recovery of money and the case stands posted to 04.01.2024 for your appearance either in person or through your counsel at 10.30 A.M. If you fail to appear the above Hon'ble Court the matter will be decided ex-parte.
// BY ORDER OF THE COURT //
Sd/- **G.KALI PRASAD**
Advocate & Notary
Gajwel, Dist: Siddipet.
**Cell No. 9440493461**



హుస్నాబాద్ శివారులో నారుమడి కోసం పొలం దున్నతున్న రైతు



హుస్నాబాద్ శివారులో ఓ రైతుపొలంలోని నారుమడి

# జోరుగా వ్యవసాయ పనులు

యాసంగి వ్యవసాయ పనులు గ్రామాల్లో జోరందుకున్నాయి. వరినారుమడులు దున్నడం, మొక్కజొన్న తదితర పంటలను సాగుచేసే పనుల్లో రైతులు బిజీగా మారారు. యాసంగిలో వరి సాగుకంటే ఇతర పంటలపై రైతాంగం ఎక్కువ దృష్టిపెట్టినట్లు కనిపించింది. పంటలకు నీటి ఇబ్బందులు ఎదురవుతాయనే కారణంగా రైతులు పెద్ద సంఖ్యలో మొక్కజొన్న పంటసాగు చేస్తున్నారు. – హుస్నాబాద్‌టౌన్, డిసెంబర్ 9

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** – భారత ప్రభుత్వ రంగ సంస్థ
**సిద్దిపేట మెయిన్ బ్రాంచ్**
(మెదక్ రోడ్, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా-502103, తెలంగాణ. మొబైల్ నం. 8919551105)

**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2)/8(6)}

దిగువ వారికి — తేది: 08-11-2023

**రుణగ్రహీత:** M/s. శ్రీనివాస ఫిల్లింగ్ స్టేషన్, సర్వే నం. 710/A, మెదక్ రోడ్, ఇర్కోడ్ గ్రామం, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా-502103. **పార్ట్‌నర్** : శ్రీమతి నేరెళ్ళపల్లి కోమల, భర్త మురళీమోహన్, డోర్ నం. 16-156/4, శ్రీనగర్ కాలనీ, ప్రశాంత్‌నగర్, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా-502103, **పార్ట్‌నర్:** శ్రీ ఎసర్నేని రాజయ్య, తండ్రి మల్లయ్య, ఇం.నం. 12-3-100/12/A/1, ఖాదర్‌పురా వీధి, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా-502103. **హామీదారు:** శ్రీ నేరెళ్ళపల్లి మురళీమోహన్, డోర్ నం. 16-156/4, శ్రీనగర్ కాలనీ, ప్రశాంత్‌నగర్, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా-502103.

సర్/మేడమ్,

**విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు బకాయిపడిన మొత్తము రాబట్టుకొనుటకు శ్రీ ఎసర్నేని రాజయ్య మరియు శ్రీ నేరెళ్లపల్లి మురళీమోహన్‌కు చెందిన ఆస్తి యొక్క విక్రయం.**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట మెయిన్ బ్రాంచ్, మెదక్ రోడ్, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా-502103, తెలంగాణ, సెక్యూరిటీ క్రెడిటార్ ఇందులో నిర్దిష్టపరచిన సమయంలోగా బకాయిలు చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **16-06-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నిర్దిష్ట కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి **27-09-2023న** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు మీరు బకాయి మొత్తం చెల్లించలేదు. అందువల్ల ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తి విక్రయించుట తప్పనిసరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో సహా ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడుతుంది.

అందువల్ల అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీలోగా బ్యాంక్ ద్వారా భరించబడిన తదనంతర వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా బ్యాంక్‌కు బకాయి మొత్తం మీరు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం కొరకు ఏ విధమైన తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8)లో తెలిపిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

**ఆస్తి షెడ్యూల్**

**ఆస్తి 1: ఎసర్నేని రాజయ్యకు చెందినది.** 160.00 చ.గజాలు (133.77 చ.మీ.లు) మొత్తం , సర్వే నం. 2206 మరియు ఇం.నం. 12-3-100/12/A/1 కలిగిన ఖాదర్‌పురా వీధి , సబ్ రిజిస్ట్రార్ (అర్బన్) సిద్దిపేట, జిల్లా రిజిస్ట్రార్ ఎట్ సంగారెడ్డి, సిద్దిపేట మండలం, సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలో సిద్దిపేట వద్దగల నివాస ఆస్తి యావత్తు: **సరిహద్దులు:** తూర్పు: నాగరాజ ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: లక్కరసు నర్సయ్య ఇల్లు, దక్షిణం: జి. సుధాకర్ ఇల్లు.

**ఆస్తి 2: నేరెళ్ళపల్లి మురళీమోహన్‌కు చెందినది.** 137.00 చ.గజాలు (114.54 చ.మీ.లు) మొత్తం ప్లాట్ నం. 8లో , సర్వే నం.1590 మరియు ఇం.నం. 16-156/4 కలిగిన సబ్ రిజిస్ట్రార్ (అర్బన్), సిద్దిపేట, జిల్లా రిజిస్ట్రార్ ఎట్ సిద్దిపేట, సిద్దిపేట మండలం, సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రశాంత్‌నగర్, సిద్దిపేట GP వద్దగల నివాస ఆస్తి యావత్తు: **సరిహద్దులు:** తూర్పు: ప్లాట్ నం. 7, పడమర: ప్లాట్ నం. 9, ఉత్తరం: డి.రాములు ఖాళీ స్థలం, దక్షిణం: 21 అడుగుల రోడ్డు.

ప్రదేశం: సిద్దిపేట — అధీకృత అధికారి
తేది: 08-11-2023 — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

మిరుదొడ్డి, డిసెంబర్ 9: అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతిచెందింది. ఈ సంఘటన మండల కేంద్రమైన మిరుదొడ్డిలో శనివారం చోటుచేసుకుంది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. వర్గల్ మండల పరిధిలోని గుంటిపల్లికి చెందిన బొమ్మ లక్ష్మీమల్లయ్య దంపతుల కూతురు పద్మ (22)ను మండల కేంద్రమైన మిరుదొడ్డి టౌన్‌కు చెందిన మొగుళ్ల బీరవ్వ-బీరయ్య దంపతుల కుమారుడు మొగుళ్ల కమలాకర్‌తో రెండేండ్ల కిందట కట్న కానుకలు ఇచ్చి వివాహం జరిపించారు. కొద్ది రోజుల పాటు వీరి జీవితం సాఫీగా సాగింది. కొన్ని నెలల నుంచి అదనపు కట్నంతో పాటు వివాహేతర సంబంధం అనే అనుమానంతో కమలాకర్ పద్మను నిత్యం వేధించేవాడు. ఇరు కుటుంబాల సభ్యులు కలిసి కులపెద్దల సమక్షంలో మాట్లాడి ఇద్దరికీ సర్దిచెప్పారు. శనివారం ఉదయం ఇంట్లో కమలాకర్ భార్య పద్మతో గొడవ పెట్టుకొని వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. ఇదే క్రమంలో పద్మ తన బెడ్‌రూమ్ నుంచి బయటకు రాలేదు. కుటుంబ సభ్యులు వెళ్లి చూసేసరికి పద్మ విగతజీవిగా కనిపించింది. వెంటనే పోలీసులు, మృతురాలి తల్లికి సమాచారం అందించారు. కూతురును హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని పద్మ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిరుదొడ్డి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



కమలాకర్ ఇంటి ఎదుట ఆందోళన చేస్తున్న మృతురాలి బంధువులు

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** – భారత ప్రభుత్వ రంగ సంస్థ
**సిద్దిపేట మెయిన్ బ్రాంచ్**
మెదక్ రోడ్డు, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా-502103, తెలంగాణ.
ఫోన్ నం.: 9372205241,
ఇ-మెయిల్:ubin0805246@unionbankofindia.bank

Ref.No. 052430100039887 — తేది: 08-12-2023

**స్వాధీనతా ప్రకటన** {రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట మెయిన్ బ్రాంచ్** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 27,74,274/- (ఇరవై ఏడు లక్షల డెబ్బై నాలుగువేల రెండువందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు 29-05-2023 వరకు చార్జ్ చేసిన వడ్డీ తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత: **శ్రీ కొమిరెల్లి సంజీవరెడ్డి (అప్లికెంట్ & తనఖాదారు) మరియు శ్రీమతి కొమిరెల్లి సరిత (కో-అప్లికెంట్)**లను కోరుతూ 05-10-2023 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీతలు మరియు హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **08-12-2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు **రూ. 27,74,274/- (ఇరవై ఏడు లక్షల డెబ్బై నాలుగువేల రెండువందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, కమీషన్ మరియు ఛార్జీలుకలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట్ బ్రాంచ్** చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరణ**

సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 15336/2018 ఆఫ్ SRO సిద్దిపేట్ ద్వారా కవర్ చేయబడి తెలంగాణ, సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్, లింగారెడ్డిపల్లి గ్రామంలోగల మొత్తం 171 చ.గజాల విస్తీర్ణం, ప్లాట్ నం.22, సర్వే నంబరు 562/A, 562/AA వద్దగల RCC రూఫ్డ్ నివాస ఇల్లు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.23, దక్షిణం: ప్లాట్ నం.21, తూర్పు: ప్లాట్ నం.30, పడమర: 30 అడుగుల రోడ్

తేది: 08-12-2023 — అధీకృత అధికారి
ప్రదేశం: సిద్దిపేట — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా